# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

గురువారం ఫిబ్రవరి 15 2024 పేజీలు : 8










# ఇష్టారాజ్యంగా... ప్రైవేటు ఆసుపత్రులు!

## రోగుల జేబులకు చిల్లులు పొడుస్తున్న ప్రైవేటు హాస్పిటల్స్!

## గుర్తింపు లేని నకిలీ సర్టిఫికేట్లతో క్లినిక్‌లు నిర్వహణ!



- గూడూరు పట్టణంలోపుట్టగొడుగుల్లా వెలిసిన ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్‌లు
- ఇరుకు గల్లీల్లో, ఇరుకు సందుల్లో బహుళ అంతస్తుల భవనాల్లో యథేచ్ఛగా ఏర్పాటు
- రోగుల ప్రాణాలతో చెలగాటం
- ప్రమాదాలు జరిగితే రక్షణ చర్యలకు అవకాశం శూన్యం
- ప్రభుత్వ నిబంధనలు గాలికి...
- వైద్యరంగంతో సంబంధం లేని వారూ నిర్వాహకులే
- ఎటు చూసినా డయాగ్నస్టిక్ సెంటర్లు, ఎక్స్‌రే యూనిట్లు
- రిజిస్ట్రేషన్ లేకుండానే నిర్వహణలు
- పట్టించుకోని వైద్య, ఆరోగ్య శాఖాధికారులు

గూడూరు పట్టణం లో ప్రైవేట్ ఆస్పత్రులు పుట్టగొడుగుల్లా పుట్టుకు వస్తున్నాయి. గల్లీకో, ఇరుకు సందుల్లో, ఆస్పత్రి ఏర్పాటవుతోంది. ఇరుకిరుకు భవనాల్లో యథేచ్ఛగా నిర్వహిస్తున్నారు. ప్రమాదాలు జరిగితే చర్యలు చేపట్టే అవకాశమే కనిపించడం లేదు. మొత్తంగా నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. అడిగేవారు లేకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. రోగుల నుంచి ఫీజుల రూపంలో వేలకు వేలు పిండుతున్నాయి. ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాల్సిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. కొన్నిసార్లు ఆస్పత్రులకు నోటీసులు పంపుతున్నప్పటికీ స్పందన లేదని తెలుస్తోంది.

....వివరాలు 2లో

గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్)




## అశ్రునయనాల నడుమ.. రామ్మోహన్ అంత్యక్రియలు 3

- కంకణాల రామ్మోహన్ రావు హఠాన్మరణంపై ప్రజలు దిగ్భ్రాంతి
- శ్రద్ధాంజలి ఘటించిన





- రూ.కోట్ల విలువచేసే తరలుతున్న..తెల్లరాయి !
- యథేచ్ఛగా అక్రమ తవ్వకాలు
- ప్రకృతి సంపదను కరిగించేస్తున్న వైనం...
- ప్రభుత్వ ఖజానాకు కోట్ల రూపాయల్లో నష్టం
- కన్నెత్తి చూడని సంబంధిత శాఖ అధికారులు..
- కళ్ళముందు రూ.కోట్ల విలువ చేసే తెల్ల రాయి తరలిపోతున్న మౌనం వహిస్తున్న వైనం

## తరలిపోతున్న... తెల్లబంగారం! 2





### సహజవనరులను నాశనం చేస్తున్న మట్టి మఫియా..!



## బాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- అరాచక పాలనకు చరమగీతం పాడాలి
- మాజీ ఎమ్మెల్యే సతీమణి పాశిం సంధ్యారాణి 4

ప్రజాప్రశ్న గురువారం 15 ఫిబ్రవరి 2024

# తరలిపోతున్న తెల్లబంగారం





**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** చూస్తుండగానే సహజవనరులు ధ్వంసమవుతున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ భూములు, కొండల్లో మట్టి, ఇసుకను తరలించి సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులు తెల్లరాయి (వైట్ క్వార్ట్జ్)ను కొన్నాళ్లుగా దోపిడీ వనరుగా మార్చుకున్నారు. గూడూరు రూరల్ పరిధిలో కోట్ల రూపాయల విలువైన సంపద విదేశాలకు తరలిపోతోంది. అధికార పార్టీ నేతల హస్తం ఉండటంతో యంత్రాంగం అటువైపు కన్నెత్తి చూడటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గూడూరు రూరల్ మండలంలో ఇప్పటివరకు ఇసుక, మట్టి మాఫియాలు చెలరేగిన సందర్భాలు అనేకం ఉన్నాయి ఈ క్రమంలోనే మరో నూతన మాఫియా గూడూరు రూరల్ మండలంలో సెలరేగిపోతుంది విలువైన తెల్లరాయి ఎదైచ్ఛగా తరలిస్తూ మాఫియా దందా కొనసాగిస్తుంది. మండలం లోని అయ్యవారిపాలెం, కాంద్ర, కొండగుంట, వెడిచర్ల,వెందోడు, మేఘనూరు, పంచాయతీలో విలువైన కోట్ల రూపాయల తెల్ల రాయి రాత్రి పగలు అనే తేడా లేకుండా నిరంతరం అక్రమ రవాణా యదేచ్ఛగా కొనసాగుతుంది ఏ రాయి తరలించాలన్న గనుల శాఖ, రెవిన్యూ శాఖ ల అనుమతి తప్పనిసరి రాయి తరలించే వ్యక్తులు ముందుగా ఖనిజశాఖ జిల్లా కలెక్టర్ తదితరు ,ఉన్నతాధికారులకు అనుమతి కోసం దరఖాస్తు చేయాలి అనంతరం ఆ ప్రాంతం ఏ మండల పరిధిలో ఉంటే ఆ మండల రెవెన్యూ అధికారులు ఆ భూమిని పరిశీలించి రాయి తరలింపుకు అనుకూలమా లేదా అని ధ్రువీకరించాల్సి ఉంది ఇప్పటివరకు తాసిల్దార్ కార్యాలయంలో ఎలాంటి ఫైల్ లేకపోవడం చూస్తుంటే ఎలాంటి అనుమతి లేకుండా నిరంతరం తెల్ల రాయి తరలిస్తున్నారని ఆరోపణలు దండిగా వినిపిస్తున్నాయి. అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. ప్రకృతి సంపద అయిన తెల్లరాయిని (వైట్క్వార్ట్జ్) లోడ్ల కొద్దీ తవ్వేస్తున్నారు. మార్కెట్లో ఒక లోడ్ రూ. 5 లక్షల వరకు పలుకుతోంది. రోజుకు 20 లోడ్ల వరకు సరిహద్దులు దాటించేస్తున్నారు. ఇలా ప్రకృతి సంపదను దిగమింగుతున్నా అడిగేనాథుడే కరువయ్యారు.

పలు రకాల అరుదైన ఖనిజాలకు ప్రసిద్ధిగాంచిన గూడూరు . వాటిపై కన్నేసిన అక్రమార్కులు ప్రభుత్వ భూముల్లో విచ్చలవిడిగా తవ్వేస్తూ అక్రమంగా కోట్ల రూపాయలు విలువచేసే తెల్ల రాయిని ఇతర రాష్ట్రాకు తరలిస్తున్నారు. వాటి ద్వారా కోట్లు గడిస్తున్నారు. అధికార యంత్రాంగానికి తెలిసినప్పటికీ వారి ప్రయోజనాలు వారు పొందుతూ మౌనవ్రతాన్ని పాటిస్తున్నారు. స్థానికంగా ఎవరైనా వ్యతిరేకించిన అక్రమార్కుల దౌర్జన్యం ముందు ఆగలేని పరిస్థితి. తెల్లరాయి అక్రమ రవాణాను అడ్డుకోకపోతే ఈ ప్రాంతంలో మిగిలేది వ్యర్థపు రాళ్లేనని స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ అధికారులకు మొర పెట్టుకుంటున్నారు. గిరిజన భూముల్లో అభం శుభం తెలియని గిరిజనులను మాయ చేసి ఎకరాకు 1000 నుంచి 2000 రూపాయలు వారికి నగదు ఎర్ర చూపి ఆ భూముల్లో కోట్ల రూపాయలు విలువచేసే తెల్ల రాయిని తరలించేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు అక్రమ రవాణా పై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# ఇష్టారాజ్యంగా ప్రైవేటు ఆస్పత్రులు!

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** గూడూరు పట్టణం లో ప్రైవేట్ ఆస్పత్రులు పుట్టగొడుగుల్లా పుట్టుకు వస్తున్నాయి. గల్లీకో, ఇరుకు సందుల్లో, ఆస్పత్రి ఏర్పాటవుతోంది. ఇరుకిరుకు భవనాల్లో యథేచ్ఛగా నిర్వహిస్తున్నారు. ప్రమాదాలు జరిగితే చర్యలు చేపట్టే అవకాశమే కనిపించడం లేదు. మొత్తంగా నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. అడిగేవారు లేకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. రోగుల నుంచి ఫీజుల రూపంలో వేలకు వేలు పిండుతున్నాయి. ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాల్సిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. కొన్నిసార్లు ఆస్పత్రులకు నోటీసులు పంపుతున్నప్పటికీ స్పందన లేదని తెలుస్తోంది. నిర్వాహకులు సంబంధిత అధికారులకు ముడుపులు చెల్లించి తమ జోలికి రాకుండా చూసుకుంటున్నట్లు ఆరోపణలున్నాయి.

గూడూరు

తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని ప్రైవేటు ఆస్పత్రులు విచ్చలవిడిగా ఏర్పాటవుతున్నాయి. రోడ్లుకిరువైపులానే కాకుండా, గల్లీల్లో ఇరుకు సందుల్లో సైతం కొలువుదీరుతున్నాయి. కొత్త ఆస్పత్రుల్లో ఎక్కువభాగం ఇరుకైన ప్రదేశాల్లో, చిన్న చిన్న భవనాల్లో ఏర్పాటు చేస్తున్నారు. ఆస్పత్రుల నిర్వహణకు అగ్నిమాపక శాఖ నుంచి నో ఆబ్జక్షన్ సర్టిఫికెట్ (ఎన్వోసీ) తప్పకుండా ఉండాలి. సంబంధిత మునిసిపల్ అధికారుల ఆమోదం కూడా ఉండాలి. కానీ వీటిలో వేటికీ సంబంధిత శాఖల నుంచి ఎలాంటి ఎన్వోసీలు పొందకుండానే దర్జాగా నడుపుతున్నారు. ఆస్పత్రి ఏర్పాటుకు కాలుష్య నియంత్రణ బోర్డు నుంచి కూడా క్లియరెన్స్ ఉండాలి. పోలీసు శాఖ నుంచి కూడా అనుమతి పొంది ఉండాలి. కానీ ఇవేవీ ఉండడం లేదు. ఏదైనా ఆస్పత్రుల్లో అగ్ని ప్రమాదం సంభవిస్తే కనీసం ఫైరింజన్ వచ్చే అవకాశం లేదు. ఇతర రక్షణ చర్యలు చేపట్టే పరిస్థితి కనిపించడం లేదు. మార్గదర్శకాలు ప్రైవేటు ఆస్పత్రుల ఏర్పాటుకు ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను రూపొందించింది. వైద్యశాఖ నిబంధనల ప్రకారం ప్రైవేటు ఆస్పత్రి ఏర్పాటుకు తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. ఆస్పత్రిలో మల్టీస్పెషాలిటీ ఉండాలి. నిపుణులైన వైద్యులుండాలి. అన్ని రకాల పరీక్షలకు సంబంధించిన పరికరాలు అందుబాటులో ఉండాలి. ఎంబీబీఎస్ డాక్టర్ల పేరుతో రిజిస్టర్ చేయాలి.

## నిబంధనలు గాలికి

ఆస్పత్రులను ప్రజలు నివసించే నివాసాలకు దూరంగా, అన్ని హంగులు కలిగిన విశాలమైన భవనాల్లో ఏర్పాటు చేయాలి. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చే గదులు, అత్యవసర పరిస్థితుల్లో రోగులను తీసుకురావడానికి, లేదా ఇతర ఆస్పత్రులకు తరలించడానికి విశాలమైన రోడ్లు కలిగిన చోట వీటిని నిర్మించాలి.

అగ్నిప్రమాదాలు జరగకుండా అన్నిరక్షణ ఏర్పాట్లను ఏర్పాటు చేయాలి. ఒక వేళ అనుకోకుండా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు రోగులను సకాలంలో, సురక్షితంగా బయటకు తీసుకువచ్చే ఏర్పాట్లు, అలాగే మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక శకటం సులువుగా లోపలికి వచ్చే మార్గం, ఆస్పత్రి చుట్టూరా ఖాళీ స్థలం ఉండాలి. కానీ ఇవేవీ లేకుండానే నిర్వహిస్తున్నారు. రద్దీ ప్రాంతంలో, ప్రధాన రోడ్ల పక్కన, కాలనీల్లో 300 చదరపు అడుగుల స్థలం దొరికితే చాలు.. అందులో నాలుగైదు అంతస్థుల భవనం నిర్మించి ఆస్పత్రులను తెరుస్తున్నారు. అద్దెకు దొరికినా సరే లీజు అగ్రిమెంట్ కుదుర్చుకొని ఏర్పాటు చేస్తున్నారు. చాలా ఆస్పత్రులను ప్రజల ఆవాసాల మధ్య ఏర్పాటు చేస్తుండడంతో దాని చుట్టు పక్కల నివసించే ప్రజలకు లేని రోగాలు అంటుకునే ప్రమాదం ఉంది.

## పేరుకే స్పెషలిస్టులు

గూడూరు పట్టణంలోకొత్తగా ఏర్పాటవుతున్న ఆస్పత్రుల్లో ఆయా జబ్బులకు చికిత్స అందించడానికి నిపుణులైన ఫలానా డాక్టర్లు ఉన్నారంటూ బోర్డులు తగిలిస్తున్నారు. అది పేరుకే. అందులో ఎవరూ ఉండరు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమైనప్పుడు మాత్రం స్పెషలిస్టులను రపిస్తున్నారు. వారితో చికిత్స చేయిస్తున్నారు. స్పెషలిస్టులు అందుబాటులో లేనప్పుడు ప్రభుత్వ ఆస్పత్రులకు రెఫర్ చేస్తున్నారు. ప్రైవేటు ఆస్పత్రుల ఏర్పాటు విషయంలో మరో విచిత్రమేమిటంటే.. వైద్య వృత్తిలో లేనివారు సైతం పెట్టుబడులు పెట్టి కార్పొరేట్ స్థాయిలో ఆస్పత్రులను ఏర్పాటు చేస్తున్నారు. తమకు అనుకూలమైన ఎంబీబీఎస్ డాక్టర్ల పేర్లు చూపి వారిపేరు మీద ఆస్పత్రులు ఏర్పాటు చేస్తున్నారు. వీటిని రిజిస్టర్ కూడా చేయడం లేదు.

## రోడ్లపైన జీవ వ్యర్థాలు

ఆస్పత్రుల్లోని బయోవ్యర్థాలను పారవేసే విషయంలో కూడా వాటి నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవడం లేదు. రోగుల చికిత్సలో వాడిన సిరంజీలు, ఇంజక్షన్ బుడ్లు, బ్యాండేజీలను బయట నిర్లక్ష్యంగా పారేస్తున్నారు. విజయటాకీస్ రోడ్డులోని ఆస్పత్రులు, నర్సింగ్ హోంలు బయో వ్యర్థాలను ప్లాస్టిక్ బ్యాగ్‌లో నింపి బయట పెడితే వీటిని కార్పొరేషన్ పారిశుధ్య సిబ్బంది సాధారణ చెత్తతో కలిపి ట్రాక్టర్లలో తీసుకువెళ్లి డంపింగ్ యార్డుల్లో వదిలేస్తున్నారు. సాధారణంగా ఆస్పత్రి వ్యర్థాలను పారవేయడానికి బయోవేస్టేజ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకోవాలి. వీటిని సేకరించేందుకు ప్రత్యేకంగా ఉన్న సంస్థలతో ఒప్పందం కుదుర్చుకోవాలి. అవి ప్రత్యేక వాహనాల్లో బయోవ్యర్థాలను సేకరించి అత్యధిక ఉష్ణోగ్రత వద్ద దహనం చేస్తాయి. ఇందుకు ఆస్పత్రుల నుంచి ఫీజులు వసూలు చేస్తాయి. ఈ ఫీజును తప్పించుకోవడానికి ప్రైవేటు ఆస్పత్రులు జీవ వ్యర్థాలను నిర్లక్ష్యంగా పారవేస్తున్నాయి.

??నామమాత్రంగా కమిటీ

ప్రైవేటు ఆసుపత్రులపై వచ్చిన ఫిర్యాదులను విచారించడానికి ఉన్న కమిటీ ఉన్నా లేనట్లే అనే చందంగా ఉంది. కలెక్టర్ చైర్మన్‌గా, డీఎంహెచ్‌వో కన్వీనర్‌గా, సీపీ, అదనపు కలెక్టర్, ఐఎంఏ సభ్యులుగా ఉండే ఈ కమిటీ ప్రైవేటు ఆస్పత్రుల తీరుపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఏదైనా ఘోరం జరిగినప్పుడు మాత్రమే ఈ కమిటీ స్పందిస్తోంది. తూతూ మంత్రంగా విచారణ జరుపుతుందన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి అనుమతులు లేని ప్రైవేట్

# పుల్వామా అమరులైన సైనికులకు ఘన నివాళులు

**▸▸ మీ త్యాగం వృధా కాదు మీ ఆశయం ఆగిపోదు భారతదేశ సైనికులకు ఎప్పుడు రుణపడి ఉంటాం**

**▸▸ బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్**

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** భారతీయ జనతా యువమోర్చా బీజేవైఎం గూడూరు ఆధ్వర్యంలో యువత మరియు విద్యార్థులతో కలిసి పుల్వామా అమరులైన సైనికులకు నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశం కోసం తమ ప్రాణాలను అర్పించిన అటువంటి సైనికులని స్మరించుకుంటూ వాళ్లకి ఘన నివాళులర్పించడం జరిగిందని ఆయన అన్నారు దేశం కోసం నిరంతరం సరిహద్దుల్లో పనిచేస్తున్న మన భారత సైనికులకు ఎప్పుడు రుణపడి ఉంటామని, ఈ సందర్భంగా అమరులైన సైనికులకు జోహార్లు తెలియజేస్తూ నివాళులర్పించడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం గూడూరు



పట్టణ అధ్యక్షులు శివశంకర్ ,నవీన్ ప్రసాద్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న గురువారం 15 ఫిబ్రవరి 2024

# అశ్రునయనాల నడుమ రామ్మోహన్ అంత్యక్రియలు

- భారీగా పాల్గొన్న ప్రజలు, పలు పార్టీల ముఖ్య నేతలు, కార్యకర్తలు
- రాజకీయ నాయకుడిగానూ ఆయన సేవలు ఆదర్శం, స్ఫూర్తిమంతం.
- మారు పేరు.. కంకణాల రామ్మోహన్
- ఆయన అకాల మరణం తెలుగు దేశం పార్టీకి తీరని లోటు





**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తేదేపా సీనియర్ నేత రాజకీయ తేదేపా క్రియాశీలక సభ్యులుఆజాతశత్రువు కంకణాల రామ్మోహన్ రావు అంత్యక్రియలు మంగళవారం గ్రామ ప్రజలు, మండల ప్రజలు అభిమానులు, తెలుగు దేశం పార్టీ శ్రేణుల, ప్రముఖులు ,ఇతర పార్టీల అశ్రునివాళుల మధ్య ముగిశాయి. తమ నాయకుడిని కడసారి చూసేందుకు మండల నలుమూలల నుంచి వందలాది మంది ప్రజలు, అభిమానులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు ఇతర పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, భారీగా తరలివచ్చారు. మంగళవారం ఉదయం ప్రజల సందర్శనార్థం కంకణాల రామ్మోహన్ రావు భౌతికకాయాన్ని ఆయన నివాసంలో ఉంచారు. కంకణాల రామ్మోహన్ రావు పార్థివ దేహానికి దారిపొడవునా తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఇతర పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు నీరాజనాలు అర్పిస్తూ కన్నీటి వీడ్కోలు పలికారు.కడసారి ఆయనను చూడడం కోసం భారీగా ప్రజలు తరలివచ్చారు . ఆయనకు అశ్రు నీరాజనాలు అర్పించారు . శోక సముద్రంలో ఓజిలి గ్రామం ప్రాంతం అంతా మునిగిపోయింది. ప్రజల సంక్షేమం కోసం తన ఆస్తులను లెక్కచేయకుండా ప్రజల సంతోషం కోసం అహర్నిశలు కృషి చేశారని ఆయన సేవ ఎనలేనిది అంటూ అక్కడికి వచ్చిన అశేష జన వాహిని ఆయనను స్మరించుకున్నారు . ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తేదేపా సీనియర్ నేత రాజకీయ తేదేపా క్రియాశీలక సభ్యులు ఆజాతశత్రువు కంకణాల రామ్మోహన్ రావుమరణం తీరని లోటని మంచి మనిషి మహొన్నతమైన వ్యక్తిని కోల్పోయామని కన్నీటి పర్యంతం అయ్యారు. ఓజిలి గ్రామ, మండల ప్రజలకు ఆయన అకాల మరణం తీరని లోటు అని అన్నారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించినప్పటి నుంచి పార్టీలో ఎటువంటి పదవిని ఆశించకుండా పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి లక్షలాది రూపాయలు ప్రజల కోసం ఖర్చు చేసి ప్రజల కోసం అహర్నిశలు శ్రమించారు అన్ని చెప్పారు. నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి శిష్యులుగా ఓజిలి మండలంలో తెలుగుదేశం పార్టీని నిలబెట్టి నిరంతరం పార్టీ కోసం పనిచేసే నాయకుడు కంకణాల రామ్మోహన్ రావు నాయుడు అన్నారు. పార్టీ కోసం పరితపించే నాయకుడిగా, రాజకీయ అజాతశత్రువుగా ఆయన ప్రజల్లో గుర్తింపు పొందారు అని అన్నారు. ఆయన మరణ వార్త విన్న మండల ప్రజలు ఇటు తెదేపా నాయకులు , వైకాపా నాయకులు పలు పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, అభిమానులు జీర్ణించు కోలేకపోతున్నారు అని అన్నారు. ఆయన మరణ వార్త వినగానే ప్రజలు, నాయకులు కన్నీటి పర్వంతమయ్యారు అని తెలిపారు.మంచి నాయకున్ని, మహొన్నత వ్యక్తిని కోల్పోయామని కన్నీటిపర్యంతమవుతున్నారు.ఓజిలి లోని ఆయన నివాసం వద్ద ఆయన పార్థివ దేహానికినివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా తేదేపా సీనియర్ నేత రాజకీయ తేదేపా క్రియాశీలక సభ్యులుఆజాతశత్రువు కంకణాల రామ్మోహన్ పలువురు కి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చూకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం,మాజీమంత్రి పరసారత్నం, శ్రీపతి బాబు,తెదేపా సీనియర్ నాయకులు వల్లూరు సూర్య ప్రకాష్ రావు, వల్లూరు మురళి కృష్ణ,వైకాపా సీనియర్ నాయకులు దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాషా, ముమ్మడి సుబ్బారావు యాదవ్, వెంకట సుబ్బరాజు, వెంకట కృష్ణయ్య గౌడ్, వేణు రెడ్డి, తేదేపా నాయకులు మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి , ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్ ,తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య , షేక్ ఖలీల్ , సూరి రెడ్డి,మధు రెడ్డి, జై చంద్రారెడ్డి,ఓజిలి వెంకటయ్య, పురుషోత్తం రాజు ,సుబ్రహ్మణ్యం రాజు ,రవీంద్ర రెడ్డి ,వంకాయల మధు, ప్రకాష్ నాయుడు, రాజా, ప్రభాకర్ నాయుడు,కార్తీక్ రాజు, షేక్ అల్లా బక్షు, కిషోర్ కుమార్ రాజు,పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు ప్రముఖులు సంతాపం తెలిపారు.



# భారత్ బంద్‌ను జయప్రదం చేయాలి

## తిరుపతి జిల్లా ఐఎఫ్ టియు అధ్యక్షురాలు గుడ్లూరుభారతి

**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) :** ఈనెల 16న జరిగే దేశవ్యాప్త గ్రామీణబందును విజయవంతం చేయాలని శ్రీకాళహస్తి ఐ ఎఫ్ టి యు కార్యాలయం నందు తిరుపతి జిల్లా ఐఎఫ్ టియు అధ్యక్షురాలు గుడ్లూరుభారతి అధ్యక్షతన, కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ... కేంద్రంలో బీజేపీ పరిపాలిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16న జరిగే గ్రామీణ బారత్ బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నాలుగు కోడ్ చట్టాలు రద్దు చేయాలని కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని. కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులు అవుట్ సోర్సింగ్ మరియు స్కీం వర్కర్లను గుర్తించాలని అంగన్వాడి ఆశ వీవోఏలకు కనీస వేతనం అమలు చేయాలని ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే స్కావెంజర్లను తిరిగి తీసుకోవాలని, కేంద్రం ద్వారా అమలు చేస్తున్న ఈ స్కీం వర్కర్ల బడ్జెట్ తగ్గించొద్దు స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. ఉపాధిహామీ పని దినాలు పెంచాలని రోజు వారి కూలి రూ.600 ఇవ్వాలని. వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించాలని. విద్యుత్తు సవరణ బిల్లును రద్దు చేయాలి. 16వ తేదీన జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ లో ప్రజలు కార్మికులు కర్షకులు విద్యార్థులు మేధావులు వ్యవసాయ కూలీలు



అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో రామిశెట్టి వెంకయ్య ఏఐకెఎంఎస్జిల్లా అధ్యక్షులు, భారతి, ఐఎఫ్ టియు రాష్ట్ర అధ్యక్షురాలు,, జనమాల గురవయ్య సిపిఐ శ్రీకాళహస్తి ఏరియా కార్యదర్శి,, గంధంమని సిపిఎం పట్టణ కార్యదర్శి, సుబ్రహ్మణ్యం ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి, పి.గురవయ్య సిఐటియు జిల్లా కార్యదర్శి , మణి నియోజకవర్గ కార్యదర్శి, శివకుమార, వ్యవసాయకార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీకి భారీ షాక్

- శ్రీకాళహస్తిలో అధికార పార్టీ జెడ్పీటీసీలు టీడీపీలో చేరిక



**శ్రీకాళహస్తి ప్రతినిధి( ప్రశ్న న్యూస్) :** శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. పార్టీ లో చేరిన తోట్టంబెడు జడ్పీటీసీ అర్చన దేవి, ఏర్పేడు జడ్పీటీసీ తిరుమలయ్య, శ్రీకాళహస్తి మండల జడ్పీటీసీ వెంకటసుబ్బారెడ్డి, మాజీ జడ్పీటీసీ వెంకటాచలం, హరి, తదితరులు ఉన్నారు.

ప్రజాప్రశ్న గురువారం 15 ఫిబ్రవరి 2024

# బాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



**రాము -గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** అరాచక పాలనకు అంతం అందించాలని రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే సతీమణి పాశం సంధ్యారాణి అన్నారు. బుధవారం

బాబు షూరిటి %--% భవిష్యత్ కి గ్యారంటీ కార్యక్రమం లో బాగంగా ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు.గూడూరు పట్టణం 7వ వార్డు అశోక్ నగర్ ప్రాంతం నందు స్థానిక ప్రజలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా.రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆరాచక పాలన గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవరత్నాల పేరుతో అందరిని మోసం చేసిందని వైకాపా ప్రభుత్వం అన్నారు.రాష్ట్రం, గూడూరు నియోజకవర్గంమరల తిరిగి అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు ను మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ నుఅధికారంలోకి రావాలని, చంద్రబాబు అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గూడూరు నియోజకవర్గంలో లోకల్ లో ఉండే వారిని గెలిపించుకుంటే మనకు ఎల్లపుడు అందుబాటులో ఉంటారని, నా భర్త మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అధికారంలో ఉన్నపుడు, లేనప్పుడు ఇక్కడే ఉంటూ ప్రజలందరికీ అందుబాటులో ఉన్నారని అన్నారు.అధికారంలో ఉన్నపుడు వార్డు లో సీఎం ఆర్ ఎఫ్ 27 మందికి 10లక్షల 49 వేల రూపాయులు అందించారు.చంద్రన్న భీమా కింద 17 లక్షల 65 వేల రూపాయలు అందించారు.ఇక్కడ ఉన్న వారికి 208 మందికి టిడ్కో ఇల్లు మంజూరు చేయించమని తెలిపారు..వార్డులో 2 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు.ఒక్క ఛాన్స్ తో అందర్నీ మోసం చేసింది ఈ వైకాపా ప్రభుత్వం అన్నారు. ప్రజలందరు రాబోయే ఎలెక్షన్ లలో సైకిల్ గుర్తు పై ఓటు వేసి మనం చంద్రబాబు నాయుడు ని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ నుగెలిపించుకోవాలని అన్నారు.స్థానిక వార్డు నాయకులు తూపిలి శ్రీనివాసులు,మాజీ కౌన్సిలర్లు తూపిలి ప్రకాష్, పిండి రాజ్యలక్ష్మి,ఆరవ శ్రీనివాసులు,పూడి సురేష్,అల్లూరు పార్ధ సారధి,చిల్లకూరు రవికుమార్, తదితరులు వారికి ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి,పట్టణం అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, అరికట్ల మస్తాన్ నాయుడు, పచ్చవ నరసింహా నాయుడు, ఎన్ .నరసింహులు, యదనపర్తి జనార్ధన్ రెడ్డి,గాయం రమణయ్య,ఏసుపాక పెంచలయ్య, అమరయ్య నాయుడు,మహిళలు గుండాల లీలావతి,మట్టం శ్రావణి రెడ్డి,గుండాల బారతి,సుధ, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.













ప్రజాప్రశ్న
గురువారం 15 ఫిబ్రవరి 2024

# మల్లవారిపాలెం వెస్ట్ లో నూతన అంగన్వాడీ భవనం ప్రారంభం



**శ్రీసిటీ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** శ్రీసిటీ ఫౌండేషన్ చొరవతో కార్పొరేట్ సామాజిక బాధ్యతలో (సీ ఎస్ ఆర్) భాగంగా శ్రీసిటీలోని పార్భున్ ప్యాకేజింగ్ పరిశ్రమ యాజమాన్యం మండలంలోని మల్లవారిపాలెం వెస్ట్ గ్రామంలో నిర్మించిన నూతన అంగన్వాడీ భవనాన్ని బుధవారం లాంఛనంగా ప్రారంభించి, అంగన్వాడీ సిబ్బందికి అందచేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పార్భున్ పరిశ్రమ ప్లాంట్ హెడ్ సెంథిల్, శ్రీసిటీ ఫౌండేషన్ ప్రతినిధి నిరీషా, పార్భున్ ఫైనాన్స్ హెడ్ సంతోష్, హెచ్ ఆర్ మేనేజర్ ప్రభు చందర్, శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) రమేష్ కుమార్, శ్రీసిటీ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ సురేంద్ర కుమార్, మల్లవారిపాలెం గ్రామస్థులు పాల్గొన్నారు. నూతన భవనంతో పాటు అదే ఆవరణలోని పాత అంగన్వాడీ భవనం, మరుగుదొడ్లకు మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తెచ్చారు. మొత్తంగా నూతన భవనం మరియు మరమ్మత్తుల కోసం 18.5 లక్షల రూపాయలు వ్యయం చేశారు. శ్రీసిటీ ఫౌండేషన్ సూచనల మేరకు గ్రామీణ ప్రాంతాల విద్యా వసతుల కోసం సీఎస్సార్ కార్యక్రమాలు చేపట్టడం పట్ల పార్భున్ ప్లాంట్ హెడ్ సెంథిల్ ఆనందం వ్యక్తం చేశారు. గతంలోను గొల్లవారిపాలెం, తొండూరు గ్రామాలలో అదనపు తరగతి గదులు, ఇరుగుళం హైస్కూల్ లో మరుగుదొడ్లు నిర్మించినట్లు ఆయన గుర్తుచేశారు. భవిష్యత్తులో ఈ తరహా మరిన్ని కార్యక్రమాలలో భాగస్వామ్యులు అవుతామని చెప్పారు. వితరణ పట్ల శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన ప్రకటనలో పార్భున్ పరిశ్రమ యాజమాన్యాన్ని అభినందించారు. విద్య పట్ల వారికున్న శ్రద్ధ, నిబద్ధతను కొనియాడారు. మరిన్ని కంపెనీలు చురుగ్గా ఈ తరహా కార్యక్రమాలు చేసేందుకు ఇదొక ప్రేరణగా నిలుస్తుందన్నారు. శ్రీసిటీ ఫౌండేషన్ మరియు పార్భున్ కంపెనీ యాజమాన్యానికి మల్లవారిపాలెం గ్రామస్థులు, అంగన్వాడీ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. గతంలో పాత అంగన్వాడీ భవనంతో పలు ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ప్రస్తుతం కొత్త భవనంలో పాటు పాత భవనం కూడా మరమ్మతులకు నోచుకోవడం సంతోషంగా ఉందన్నారు.

# సంగీత, నృత్య కళలతో సమాజ వికాసం

- టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి
- భారతీయ కళలను పునరుజ్జీవింపజేసేందుకు టీటీడీ కృషి
- మహతిలో ఘనంగా దక్షిణ భారత సంగీత నృత్యోత్సవం ప్రారంభం
- ఐదు రాష్ట్రాల కళాకారులతో సదస్సులు, సంగీత, నృత్య ప్రదర్శనలు
- మాతా రమ్యానంద భారతి అనుగ్రహ భాషణం




**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** సనాతన ధర్మ ప్రచారంలో భాగంగా భారతీయ సంప్రదాయ కళలైన సంగీతం, నృత్యం, వాద్యకళలను ప్రోత్సహించేందుకు టీటీడీ ఎంతగానో కృషి చేస్తోందని టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర రెడ్డి తెలిపారు. టీటీడీకి చెందిన శ్రీ వేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల మరియు ఎస్వీ నాదస్వరం, డోలు పాఠశాల ఆధ్వర్యంలో కళావైభవం పేరుతో మూడు రోజుల దక్షిణ భారత నృత్యోత్సవం తిరుపతి మహతి కళామందిరంలో బుధవారం ఉదయం ఘనంగా జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఛైర్మన్ మాట్లాడుతూ సంగీతం, సాహిత్య కళలతోనే మానవ నాగరికత వికసించి. ప్రస్తుతం ఉన్న ఉరుకుల పరుగుల జీవితాల్లో ఒత్తిడి నివారణకు సంగీతం ఎంతగానో దోహదపడుతోంది. సంగీత, నృత్య కళలను నేర్చుకున్న వారికి ఉపాధి అవకాశాలు తగ్గడంతో ఎక్కువ మంది ఈ కళలను నేర్చుకోవడానికి ముందుకు రావడం ద్వారా. ఈ కళలను బతికించుకునేందుకు ప్రజలు ఉపాధి కోసం కాకుండా దైనందిన జీవితంలో ప్రత్యామ్నాయంగా ఉండేలా నేర్చుకోవాలన్నారు. పురాతనమైన ఈ కళలను ప్రోత్సహించేందుకు టీటీడీ కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ, నృత్య కళాశాల, నాదస్వర, డోలు పాఠశాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎస్వీ సంగీత నృత్య కళాశాల ఎందరో మహామహులైన కళాకారులను తయారు చేసారు. ఘంటసాలకే రాగాలు నేర్పిన బాలాంత్రపు రజనీకాంతరావుతోపాటు నేదునూరి కృష్ణమూర్తి, నూకల చినసత్యనారాయణ లాంటి ఎందరో మహానుభావులు ఈ కళాశాలలో సేవలందించారని కొనియాడారు. ఈ కళలను ప్రచారం చేయడం మన సంస్కృతి పరిఢవిల్లేందుకు ఎస్వీ సంగీత, నృత్య కళాశాల విద్యార్థుల సన్నద్ధం కావాలని ఆయన ఏర్పాటు చేశారు. శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతా రమ్యానంద భారతి అనుగ్రహ భాషణం చేస్తూ సాక్షాత్తు సరస్వతి దేవి జన్మించిన రోజైన శ్రీ పంచమి నాడు కళల భారతీయ వైభవాన్ని చాటిచెప్పే సమయంలో నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. సరస్వతి అమ్మవారి సంగీతం ద్వారా, నటరాజు ద్వారా నృత్యం ఆవిర్భవించిందని తెలిపారు. టీటీడీ ఎస్వీ సంగీత కళాశాల ఎంతోమంది విద్వాంసులను సమాజానికి అందించింది. సమాజంలోని రుగ్మతలను తొలగించి చైతన్యపరచగల శక్తి సంగీత కళకు ఉందని తెలియజేశారు. జేఈవో వీరబ్రహ్మం మాట్లాడుతూ సంగీత, నృత్యకళలు భారతీయతను ప్రతిబింబిస్తాయి. ప్రాభవం కోల్పోతున్న ఈ కళలను సజీవంగా నిలిపేందుకు ఎస్వీ సంగీత కళాశాల చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కళాశాలలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రదర్శనలు ఇచ్చేందుకు పలు చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు. ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లేపాక్షి పర్యటన సందర్భంగా సంగీత కళాశాల కళాకారులు, ఎస్వీ వేద వర్సిటీ పండితులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం గర్వకారణమన్నారు. కళాశాలలో మరిన్ని నూతన కోర్సులను ప్రవేశపెట్టి అభివృద్ధికి టీటీడీ కృషి చేస్తున్నామన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ వయోలిన్ విద్వాంసురాలు కుమారి కన్యాకుమారి మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోని ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల నుంచి నిపుణులైన కళాకారులు, విద్యార్థులు ఒకే వేదిక పైకి రావడం ఎంతో సంతోషకరమన్నారు. ఆయా రాష్ట్రాల్లోని సంగీత నృత్యరీతులు వేరువేరుగా ఉంటాయని చెప్పారు . అందరూ ఒకేచోట ప్రదర్శించడం ద్వారా కొత్త విషయాలు నేర్చుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ సంగీత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఎస్వీ వేద వర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి సాహిత్యం, సంగీతం, నృత్యం చెప్పడం లేదని, అన్నీ కలిపి నాట్యశాస్త్రంలో ఇమిడి ఉంటాయని వివరించారు. శ్రీ భరతముని నాట్య శాస్త్రాన్ని లోకానికి అందించారని తెలియజేసారు. ఈ కళలన్నీ సమాజహితం, కళాకారులు అందుకు అనుగుణంగా పని చేయడం కోసమే. టీటీడీ ముఖ్య గణాంకాధికారి, కళాశాల ప్రత్యేకాధికారి శేషశైలేంద్ర మాట్లాడుతూ భారతదేశంలోని కళాకారులతో శ్రీవారికి సంగీతం, నృత్య నివేదన ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. నిజమైన ఆనందాన్ని ఇచ్చేవి సంగీత, నృత్య కళలని, వీటిని ప్రోత్సహిస్తేనే భారతీయత నిలబడుతుందని అన్నారు. వివిధ రాష్ట్రాల కళాకారులు ఇక్కడ మూడు రోజులు పాటు ప్రదర్శనలు ఇస్తారని, వీటిని చూసి ఇతర కళాకారుల స్ఫూర్తి పొంది ప్రదర్శనలు ఇచ్చే స్థాయికి ఎదగాలని సూచించారు. భవిష్యత్తులో మ్యూజిక్ థెరపీ లాంటి నూతన కోర్సులు ప్రవేశపెట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. టీటీ%ా

# వైయస్సార్సీపి అక్రమాలపై ప్రజాపోరు

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భరత్ కుమార్ యాదవ్

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఉమ్మడి నెల్లూరు జిల్లాలో వైసీపీ పనైపోయిందినీ, వైసీపీ నుంచి ఇప్పటికే పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు ఇతర పార్టీల్లోకి వలసపోతున్నారునీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి రాదని సీఎం జగన్మోహన్ రెడ్డి అండ్ బ్యాచ్ కి అర్థమైపోయిందనీ. నిన్నటి వరకు సిటీలో నేనే పోటీచేస్తా, నేనే గెలుస్తానన్న అనిల్ కుమార్ ఇప్పుడు మూడు జిల్లాలు దాటిపోయాడు.బీజేపీ అధిష్టానం నిర్ణయమే మా అందరికీ శిరోధార్యం. మా పార్టీ స్టాండుని బట్టి మేము నడుచుకుంటాం. అని అన్నారు. అయిదేళ్లలో సీఎం జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు. జన్మలో మళ్లీ ఓటు అడిగే అవకాశం లేకుండా చేసుకున్నాడునీ. మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఏ రాష్ట్రంలోనూ ఇంత ఘోరమైన పాలన సాగి ఉండదునీ. గ్రామాల్లో వైసీపీ నేతలు, ఎమ్మెల్యేలని జనం తరుముకుంటున్నారని,త్వరలో చెప్పులు, చేట్లతో కొట్టేందుకు సిద్దమవుతున్నారాన్నరు. కేంద్ర నిధులు పంచిపెడుతూ జగన్... తన జేబులో డబ్బులు ఇస్తున్నట్టు బిల్డప్ ఇస్తున్నాడని. ఎనిమిది లక్షల కోట్లు అప్పులు చేసి, లక్షల కోట్లు దోచుకున్నారునీ అక్రమాలు, దోపిడీలతో వైసీపీ నేతలు, ఎమ్మెల్యేలు తెగబలిసిపోయారనీ, జగన్ జైలుకు పోయడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి బి శ్రీనివాసులు,, జిల్లా మీడియా ప్యానల్ భాస్కర్ గౌడ్, జిల్లా కార్యదర్శి చిలక ప్రవీణ్ కుమార్, బీజేవైఎం అధ్యక్షులు అశోక్ నాయుడు, ఓ బి సి మోర్చా అధ్యక్షులు యకశిరి ఫణి రాజు ఎస్టీ మోర్చా అధ్యక్షులు ప్రసాద్, మండల అధ్యక్షుడు నారాయణ, సోషల్ మీడియా కోకన్వీనర్ పిడుగు లోకేష్ వెంకటేశ్వర్లు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీ మారను...!

- నెల్లూరు ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం
- వైసీపీతోనే నా ప్రయాణం..పార్టీ మారే ఆలోచనే లేదు
- పదేపదే చెబుతున్నా మళ్ళీ చెబుతున్న వైఎస్ఆర్సీపీ అభ్యర్థిగానే పోటీ
- పార్టీ మార్పు పుకార్లుపై స్పష్టమైన క్లారిటి
- సీఎం జగన్ నిర్ణయం మేరకే పోటీ
- పార్టీ అధిష్టాన నిర్ణయమే శిరోధార్యం



**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) :** వివిధ ప్రచార మాధ్యమాలలో, సామాజిక మాధ్యమాలలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి పార్టీ మారుతున్నారు అనే అసత్య ట్రోల్లింగ్స్ పై నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఓ స్పష్టమైన క్లారిటీ ఇచ్చారు. బుధవారం నెల్లూరులోని తన కార్యాలయంలో మీడియాతో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. తాను ఎట్టి పరిస్థితుల్లోనూ వైస్సార్సీపీని వీడేదిలేదని, నా ప్రయాణం వైసీపీతోనే కొనసాగుతుందని, నెల్లూరు రూరల్ నుండి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో వైస్సార్సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. తాను నెల్లూరు రూరల్ ఇన్చార్జ్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఒక నూతన డ్రామాకు నాంది పలికి తనపై అసత్య ప్రచారాలను ట్రోల్ చేయడం మొదలుపెట్టారని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. తాను ఇప్పటికే అనేకసార్లు పార్టీ మార్పుపై జరుగుతున్న అసత్య ప్రచారాలను ఖండించడం జరిగిందని, మళ్లీ కూడా చెబుతున్నాను అటువంటి అసత్య ట్రోలింగ్ ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నానని ఎంపీ ఆదాల పేర్కొన్నారు. తాను ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాగుంట శ్రీనివాసరెడ్డిలను కలిసిన మాట వాస్తవమేనని, వారిని పార్టీ విడవద్దని చెప్పిన మాట కూడా వాస్తవమేనని అయితే నిర్ణయం వారికే వదిలిపెట్టామని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. తమ పార్టీ అధినాయకులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలసి ఆయన నిర్ణయం మేరకు ఎక్కడ పోటీ చేయమంటే అక్కడ వైఎస్ఆర్సిపి అభ్యర్థిగానే పోటీ చేస్తానని ఇందులో ఎటువంటి అనుమానాలు, సందేహాలు అవసరం లేదని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఒకరిపై అసత్య ట్రోలింగ్ ప్రచారం చేసేముందు కొంచెం విజ్ఞతతో ఆలోచించడం మంచిదని ఆదాల సూచించారు.

ప్రజాప్రశ్న గురువారం 15 ఫిబ్రవరి 2024

# సైబర్ కేటుగాళ్లు వలలో పడొద్దు..!

**సూళ్లూరుపేట మున్సిపల్ కమిషనర్ విజ్ఞప్తి**



**సూళ్లూరుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్ ):** సూళ్లూరుపేటలో సైబర్ కేటుగాళు రెచ్చిపోతున్నారు. గత రెండు రోజులుగా ఆన్లైన్లో అందరికీ ఫోన్లు చేస్తూ మున్సిపాలిటీకి చెల్లించవలసిన నీటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, ఇంటి పన్నులు చెల్లించవలసిందిగా బెదిరిస్తూ అమాయక ప్రజలపై ఒత్తిడి తేవడంతో భయంతో వేలాది రూపాయలు వారు చెప్పిన దొంగ అకౌంట్ నంబర్ కి ఫోన్పే రూపంలో చెల్లించారు, తీరా మోసపోయి లబో దిబో అంటూ మునిసిపల్ అధికారులను సంప్రదించగా అది మోసమని తెలిసి బోరున విలపిస్తున్నారు. దీనితో అప్రమత్తమైన మునిసిపల్ కమీషనర్ ఎవ్వరూ మోసగాళ్ళ వుచ్చులో పడుద్దని పట్టణ ప్రజలకు మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ ఓ ప్రకటనలో క్రింద విధంగా తెలిపారు. పట్టణం లోని దుకాణదారులకు షాపులకు మరియు ప్రజలకు మీరు ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్సులు, షాపు రూము రెంట్లు కట్టవలసినదిగా పురపాలక సంఘం వారు తెలియజేసిన దానిని అదునుగా తీసుకుని గోపాల్ రెడ్డి అను ఫోన్ నెంబర్. 9391717856 నుంచి మరియు వేరే ఇతర ఫోన్ నెంబర్ల నుంచి మీరు డబ్బులు నాకు ఫోన్ పే చేయండి అని చాలామంది దగ్గర డబ్బులు వసూలు చేయుటకు ప్రయత్నించుచున్నట్లు గుర్తించారు. ప్రజలు ఎట్టి పరిస్థితులలోనూ పురపాలక సంఘమునకు కట్టవలసిన పన్నులు తెలియని వారి ఫోన్ నెంబర్లకు పంపవద్దని వారి నుండి వచ్చు ఎటువంటి లింకుల పైన క్లిక్ చేయవద్దని ప్రజలకు తెలియజేయవలసినదిగా కోరారు. అదేవిధంగా పురపాలక సంఘమునకు చెల్లించాల్సిన పన్నులు స్వయంగా పురపాలక సంఘం నందు క్యాష్ కౌంటర్ నందు కానీ పురపాలక సంఘం నందు మీకు తెలిసిన సిబ్బందికి కానీ లేదా ప్రభుత్వం వారి సిడిఎంఎ వెబ్సైట్ నందు గాని మాత్రమే చెల్లించవలసిందిగా కోరారు.

# మేరుగ గారు మురిసిపోవద్దు

**మీరు ఇన్చార్జ్ మాత్రమే..**

**అభ్యర్థిగా చివరికి ఉంటారో లేదో చూసుకో**

**ఎమ్మెల్సీకి టిడిపి కౌంటర్**



**వాకాడు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** మేరిగ మురళి అన్న.. మురిసిపోవద్దు. మీరు కేవలం గూడూరు నియోజకవర్గ సమన్వయకర్తగా మాత్రమే ఉన్నారు. అభ్యర్థిగా చివరకు ఉంటారో లేదో చూసుకోండి. మీ పార్టీ ఒక విడతలో ప్రకటించిన అభ్యర్థులను మరో విడతలో మార్చేస్తున్న సంగతి మీరు మర్చిపోయినట్టున్నారు. తమ అధినేత చంద్రబాబు గూడూరు టిడిపి అభ్యర్థిగా తమ నాయకుడు పాసిం సునీల్ కుమార్ పేరును ఆరు నెలల కిందటే ప్రకటించారని వాకాడు టిడిపి అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్సీ మేరుగ మురళికి కౌంటర్ విసిరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజకీయాల్లో పార్టీల మార్పు సహజమేనని ఇందాక వస్తే విమర్శలు చేసిన మేరుగ మురళి కూడా గతంలో టిడిపిలో టికెట్టు రాలేదని వైసీపీలోకి వెళ్లడం గుర్తు లేదా అని ప్రశ్నించారు. వైసీపీ పార్టీ పోటీకి దింపే అభ్యర్థులు దొరకక కన్ఫ్యూజన్లో అభ్యర్థులను మార్చడం, అభ్యర్థులుగా ప్రకటించిన వారిని కూడా అనూహ్యంగా మళ్లీ వేరే ప్రాంతాలకు మార్చడాన్ని ఏమంటారో ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ చెప్పాలన్నారు. చదువును కొనుక్కునే దిక్కుమాలిన అవసరం ఎవరికీ లేదని, అలా అనుకుంటే ప్రస్తుత జిల్లా మంత్రి, మీ వైసీపీ నేత కూడా తమ నాయకుడు పాశం సునీల్ కుమార్ లాగానే ఇటీవలే డాక్టరేట్ పొందారని ఆయన ఎంత డబ్బు ఇచ్చి డాక్టరేట్ తీసుకున్నారో తెలుసుకొని చెప్తే బాగుంటుందన్నారు. మీ పార్టీ నాయకులు కార్యకర్తలు వైసిపి నిర్వహించిన సర్వేలో మీకు 60 శాతం మాత్రమే మద్దతు ఉందని మీ నోటితో మీరే చెప్పారు. 60 శాతం మీ కార్యకర్తల మద్దతు ఉన్న మీకే గెలుపు పై అంత నమ్మకం ఉంటే, గూడూరు నియోజకవర్గ మొత్తం టిడిపి కార్యకర్తలు నాయకులు 100కు 100 శాతం మద్దతు ఉన్న పాశం సునీల్ కుమార్ గెలుపు ఎంత సునాయాసమో మీకు తెలియదా అని ప్రశ్నించారు. ఎవరు ఎన్ని మాట్లాడినా తమ నాయకుడు పనిచేసే పాసింగా ప్రజల్లో అత్యధిక ప్రజాదరణ పొందిన నేతగా గుర్తింపు పొందారని అత్యధిక మెజారిటీతో పాసిం సునీల్ కుమార్ గెలవడం తథ్యమని మధుసూదన్ రెడ్డి తెలిపారు.

# పేద, మధ్యతరగతి ప్రజల పక్షపాతి సీఎం జగనన్న



**ఎంపీ ఆదాలప్రభాకర్ రెడ్డి**

**మంత్రులు కాకాని, ఆదిమూలపు లతో కలసి టీడ్కో గృహాలను ప్రారంభం**

**15 500 టీడ్కోగృహాల తాళాలను లబ్ధిదారులకు పంపిణీ**

**సొంత ఇంటి కల నెరవేర్చిన సీఎం జగనన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు**

**జాతర మహోత్సవంలా సాగిన టీడ్కోఇళ్ళు పంపిణీ కార్యక్రమం**

**వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీని ఆదరించాలని ఎంపీ పిలుపు**

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రానున్న ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నుండి ఆదాల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి మంత్రులు ఆదిమూలపు, కాకాని, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి పిలుపునిచ్చారు. పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తూ వారి మన్ననలు పొందిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 12వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ అల్లీపురం గ్రామంలో ఏపీ టీడ్కో ఆధ్వర్యంలో నిర్మించిన 15,500 గృహాలను లబ్ధిదారులకు అందించే కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కాకాని గోవర్ధన్ రెడ్డి, ఆదిమూలపు సురేష్ లతో కలిసి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సొంత ఇంటిని పొందేందుకు వేలాదిగా విచ్చేసిన లబ్ధిదారులను ఉద్దేశించి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రసంగించారు. నిత్యం పేద, మధ్యతరగతి ప్రజల శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, సంక్షేమ ఫలాల ఎటువంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా మహిళల ఖాతాలోకి జమచేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఇంత పెద్ద సంఖ్యలో 15,500 గృహాలను యుద్ధ ప్రాతిపదికన నిర్మించి లబ్ధిదారులకు అన్ని మౌలిక వసతులు కల్పించి అందించడం బహుశా రాష్ట్ర చరిత్రలో గొప్ప శుభ పరిణామంగా భావించవచ్చని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు ప్రజలకు మంచి చేసే ముఖ్యమంత్రి కావాలో...?? నిత్యం ప్రజలకు అబద్ధాలు చెబుతూ మోసం చేసే ముఖ్యమంత్రి కావాలో...?? ప్రజలు ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అండగా వైఎస్ఆర్సిపి బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, కాకాని గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలు ప్రసంగిస్తూ వచ్చే ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సంయుక్తంగా ప్రజలను కోరారు. వివాదరహితులు, అజాతశత్రువు, ఎప్పుడు తన నియోజకవర్గం ప్రజల శ్రేయస్సు కోసం అభివృద్ధి కోసం ఆరాటపడే ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి లాంటి మంచి వ్యక్తి నెల్లూరు రూరల్ నియోజకవర్గం ప్రజలకు దొరకడం అదృష్టమని అటువంటి మంచి వ్యక్తిని రానున్న ఎన్నికల్లో మంచి మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కానుక ఇవ్వాలని ఇరువురు మంత్రులు పిలుపునిచ్చారు. ఇంతవరకు ఎటువంటి సొంత గృహము లేని తమకు సొంత ఇంటి కల నెరవేర్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కరతాలధ్వనులతో గృహాలు పొందిన లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడ్కో చైర్మన్ ప్రసన్న కుమార్, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు ఆనం అరుణమ్మ, నెల్లూరు నగర మేయర్ కోట్లూరు స్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నెల్లూరు ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, వైఎస్ఆర్సిపి జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు మొయిల్లా గౌరీ, మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, పాలకీర్తి రవికుమార్, పొట్లూరు జయవర్ధన్ రూరల్ నియోజకవర్గం కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు టీడ్కో ఎండి, డైరెక్టర్లు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి గడ్కరితో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి భేటీ

**తిరుపతి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయాలని వినతి**



**తిరుపతి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్ ) :** ఢిల్లీలో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి కేంద్ర రోడ్డు రవాణా శాఖామాత్యులు నితిన్ గడ్కరితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మొదటగా చెన్నై నుండి అరక్కోణం, పుత్తూరు మీదుగా రహదారి విస్తరణ గూర్చి విన్నవించిన వెంటనే స్పందించి మంజూరు చేసినందుకు ఆయనకి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే గత కొద్ది రోజులుగా పెండింగులో ఉన్న తిరుపతి ఇంట్రా మోడల్ బస్ స్టేషన్ పనులను మొదలెట్టే విధంగా ఆదేశాలు జారీ చేయాలనీ కోరారు. నాయుడుపేట సమీపంలో విన్నమల గ్రామం మీదుగా 4 లైన్ల జాతీయ రహదారి -5 వెళుతుందని ప్రస్తుతం ఇది 6 లైన్ల జాతీయ రహదారిగా అభివృద్ధి చేయబోతున్నారని కి.మీ 57 ర్యాంపు-1 వద్ద పరిసర గ్రామాల ప్రజలు జాతీయ రహదారికి ఇరువైపులా రాకపోకలు సాగిస్తున్నారని ఇందులో వంద మందికి పైగా విద్యార్థులు పాఠశాల, హైస్కూల్ మరియు జూనియర్ కళాశాలలకు ప్రయాణిస్తున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ సచివాలయం, ఆరోగ్య క్లినిక్, రేషన్ దుకాణం, దేవాలయాలు, ప్రైవేట్ కంపెనీలు వంటి వివిధ గమ్యస్థానాలకు చేరుకోవడానికి జాతీయ రహదారిని సుమారు రెండు వేల మంది ప్రతి నిత్యం దాటుతున్నారని ప్రతి సంవత్సరం అనేక మంది విద్యార్థులు మరియు గ్రామస్తులు రోడ్డు ప్రమాదాలలో తమ ప్రాణాలను కోల్పోతున్నారని మరియు రహదారిపై ప్రమాదాల కారణంగా గాయపడ్డ వారు కూడా గణనీయంగా ఉన్నారని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం నాలుగు లేన్ల జాతీయ రహదారిని 6 లైన్ జాతీయ రహదారిగా అభివృద్ధి పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రమాదాల తీవ్రత మరింత పెరుగుతుందనే ఆందోళన సర్వత్రా నెలకొందని అందువలన ర్యాంప్-1 వద్ద అండర్పాస్ ఏర్పాటు చేసేందుకు వీలైనంత త్వరగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.

ప్రజాప్రశ్న
గురువారం 15 ఫిబ్రవరి 2024

# పార్టీ మారే వాళ్లకు ఉన్న నమ్మకం నిబద్ధత కలిగిన నాకు ఉండదా..?

▸▸ **టిడిపి అభ్యర్థి పాసిం పై ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్ సెటైర్**



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** అధికారమే లక్ష్యంగా పార్టీలు మారే పాలకులకు ఉన్న నమ్మకం, ఒక పార్టీని నమ్ముకొని నిబద్ధతతో పని చేసే నాకెందుకు ఉండదని గూడూరు టిడిపి అభ్యర్థి పాశం సునీల్ కుమార్ ను ఉద్దేశించి గూడూరు వైసీపీ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్సీ మేరుగ మురళి సెటరికల్ కామెంట్ చేశారు. మంగళవారం వాకాడులో నాలుగో విడత ఆసరా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన వైసిపి గూడూరు నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటిసారిగా వాకాడు మండలానికి విచ్చేయడంతో స్థానిక విలేకరులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా నిత్యం ప్రజల్లో ఉంటున్న పాశం సునీల్ కుమార్ పై గెలవడం మీకు సాధ్యం అనుకుంటున్నారా అని విలేకరి అడిగిన ప్రశ్నకు.. గెలుపుపై అధికారమే లక్ష్యంగా పార్టీలు మారేవారికి ఉన్న నమ్మకం, నిబద్దలతో పార్టీ కోసం పని చేసే నాకెందుకు ఉండదని సమాధానం ఇచ్చారు. అంతేకాదు ప్రజలు పొరపడుతున్నారని, గూడూరు టిడిపి అభ్యర్థిగా టిడిపి అధిష్టానం ఇంకా పాశం సునీల్ కుమార్ పేరును ఖరారు చేయలేదని తెలుసుకోవాలన్నారు. టిడిపికి అభ్యర్థులు దొరకక తమ పార్టీ నుంచి వెలి వేయబడిన వారిని వారి పార్టీలోకి ఆహ్వానించి టికెట్లు ఇస్తుండటం సిగ్గుచేటు అన్నారు. అంతే కాదండోయ్ పాశం సునీల్ కుమార్ పిహెచ్డి డాక్టరేట్ గురించి కూడా వ్యంగ్యాస్త్రాలను సంధించారు. తాను చిన్నప్పటి నుంచి ఫస్ట్ క్లాస్ స్టూడెంట్ గా చదువుకున్నానని, ఐదు నుంచి పది నిమిషాలు ఎదుటివారితో ఇంగ్లీష్ లో మాట్లాడగల సత్తా నాకు ఉందని, నేను ప్రత్యర్థి వలె పీహెచ్డీ డాక్టరేట్ ను డబ్బులు ఇచ్చి కొనుగోలు చేయలేదని విమర్శించారు. విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణ కలిగిన విద్యార్థి నాయకుడిగా ఇప్పటివరకు నిబద్ధతతో పనిచేస్తున్నానని అందుకే పార్టీ చేపట్టిన సర్వేలో 60 శాతం మంది తన అభ్యర్థత్వాన్ని ఆకాంక్షించారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పై ప్రజలకు ఉన్న ప్రేమ, తన సొంత క్రమశిక్షణ, పట్టుదల, నిబద్ధత , స్థానిక వైసీపీ నేతలు, కార్యకర్తల అండతో మంచి మెజారిటీతో గూడూరు గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు.



# మోదీ దేశాన్ని, జగన్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు

▸▸ **కాంగ్రెస్ పార్టీ గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్**

▸▸ **పరిమళ వెంకటేశ్వరరావు**

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** మోదీ దేశాన్ని, జగన్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ పరిమళ వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని అశోక్ నగర్, గమళ్లపాలెం, నవాజుకట్ట, పీఎస్ఆర్ పార్కు ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్, ప్రియాంక, షర్మిల నేతృత్వంలో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందన్నారు. దేశంలో నిత్యావసర వస్తువులు, పెట్రో, డీజిల్ ధరలు విపరీతంగా పెంచేయడంతో పేదలు, సామాన్యుల బతుకులు భారంగా మారిందన్నారు. నిరుద్యోగ సమస్య పెరిగి జీడీపీ తగ్గిపోయిందన్నారు. రాష్ట్రంలోని వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలు బీజేపీకి తొత్తులుగా మారాయన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. రానున్న ఎన్నికలలో గూడూరు ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఆమరపు సతీష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రీ సర్వే, పౌర సరఫరాల శాఖ పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ



**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రీ సర్వే, పౌర సరఫరాల శాఖ పై నేటి బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ అధికారులతో సమీక్షించి దిశా నిర్దేశం చేశారు.స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ మొదటి రెండవ మూడవ విడత గ్రామాల రీ సర్వే అంశాలపై పురోగతి మేరకు నిర్దేశిత గడువులోపు పెండింగ్ అంశాలు పూర్తి చేసేలా ప్రణాళికా బద్ధంగా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా సర్వే అధికారి జయరాజ్ కు సూచించారు. పౌర సరఫరాల శాఖ అధికారి రాజా రఘువీర్, జిల్లా మేనేజర్ పౌర సరఫరాలు సుమతి వారి శాఖ పురోగతిని కలెక్టర్ కి వివరించారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి

▸▸ **మాజీ మంత్రి డాక్టర్ నారాయణ సమక్షంలో చేరికలు**

▸▸ **48వ డివిజన్ టీడీపీ తీర్థం పుచ్చుకున్న యువనేత దువ్వూరు సుభాష్**

▸▸ **పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం**

▸▸ **టీడీపీ అధికారంలోకి వచ్చేందుకు యువత కీలకపాత్ర పోషించాలని పిలుపు**



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** .యువత రాజకీయాల్లోకి రావాలని, యువత చేతుల్లోనే దేశ భవిష్యత్ ఉందని మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని 48వ డివిజన్‌లో యువనేత దువ్వూరు సుభా ష్ ఆధ్వర్యంలో సుమారు 500 ంది వైసీపీని వీడి తెలుగుదేశంపార్టీలో చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పాల్గొని యువనేత దువ్వూరు సుభాష్‌ను అభినందిం చారు. ఆయనతో పాటు వారిమిత్రబృందానికి పార్టీ కండువా కప్పి సాదరంగా నారాయణ ఆహ్వానించారు. డివిజన్‌కు విచ్చేసిన నారాయణకు యువత, స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికారు. శాలువాలు, పూలమాల లతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావాలని, దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని అన్నారు. దేశ జనాభాలో యువకుల శాతమే అధికంగా ఉందని తెలిపారు. టీడీపీ శ్రేణులతో పాటు యువత ఇంటింటికీ తిరుగుతూ రానున్న టీడీపీ ప్రభుత్వపాలనలో చేపట్ట బోయే సంక్షేమపథకాలను వివరించాలని సూచించారు. అదేవిధంగా వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చేందుకు యువత కీలకపా త్ర పోషించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డితో పాటు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు. చేరిన యువత మురళీ,ప్రతాప్,రాజా,శేసి,పఠాన్,ఫిరోజ్, శ్యాం, శ్రీకాంత్, ఖాదర్ బాషా,రతీశ్ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపుకు భూమి గుర్తించి పనులను వేగవంతం చేయండి

▸▸ **అర్హులైన జర్నలిస్టులందరికీ జర్నలిస్ట్ హౌసింగ్ స్కీం కింద స్థలం అందేలా చర్యలు తీసుకుంటాం: జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీ శ**



**తిరుపతి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** జిల్లాలో అర్హులైన జర్నలిస్ట్ ల ఇళ్ల స్థలాల కొరకు భూమిని గుర్తించే పనులను వేగవంతం చేయాలని సంబంధిత రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్డీవోలు, జిల్లా జర్నలిస్ట్ హౌసింగ్ కమిటీ సభ్యులతో మరియు సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన జర్నలిస్ట్ ల ఇళ్ల స్థలాల కొరకు భూమిని గుర్తించి రానున్న శనివారం నాటికి నివేదికలు అందించాలని ఆర్డీఓ లను ఆదేశించారు. జిల్లాలో కమిషనర్ సమాచార పౌర సంబంధాల శాఖ ప్రాథమిక పరిశీలన పూర్తి అయి ఆన్లైన్లో అందుబాటులో ఉన్న 590 మంది జర్నలిస్టుల జాబితాను సంబంధిత రెవెన్యూ డివిజనల్, మండల రెవెన్యూ అధికారులు వారి లాగ్ ఇన్ నందు వెరిఫై చేసే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల గుర్తింపు, కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేస్తామని అన్నారు.

ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేయుటకు అన్ని విధాల చర్యలు చేపడతామని కలెక్టర్ కమిటీ మెంబర్ జర్నలిస్టులకు తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి శ్రీకాళహస్తి ఆర్డీవోలు నిశాంత్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి, కమిటీ కన్వీనర్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, జర్నలిస్ట్ హౌసింగ్ కమిటీ సభ్యులు శుక్లా, మోహన్ ప్రసాద్, లక్ష్మీ కాంత్, తదితరులు పాల్గొన్నారు.